# వింధియా రచనలు

## వ్యాసాలు/నాటకం

### మూలం: తమిళం

### అనువాదం:

### ఏండి సుందరేశన్

## Published By

**Kurinji Publications**
**El Cerrito, CA 94530, USA**
**10944 San Pablo Avenue # 610**
**Email: rangan.sundaresan@gmail.com**

**VINDHIYARACHANALU(Vyasalu/Natakam)**
(Anthology of Vindhiya's Essays/Play)
తెనుగు అనువాదం© Kurinji Publications, California, USA

సంపుటం - 9

**First Edition, 2021**
© KNS Family/Surviving Members

***Cover Design:***
Amir Butt

The translator acknowledges with thanks the permission to republish the essays and the play from the magazine publishers who originally published them.

***Photo Credits:***

***Back Cover:***
Dassen Studio, Coimbatore, Tamilnadu, India

**Printed at:**

Copy World
1375 University Avenue
Berkeley, CA 94702
Telephone: 1-800-690-2679 (Toll Free)

# వింధియా రచనలు

## వ్యాసాలు/నాటకం

### మూలం: తమిళం

### అనువాదం:

### ఏండి సుందరేశన్

## Published By

**Kurinji Publications**
**El Cerrito, CA 94530, USA**
**10944 San Pablo Avenue # 610**
**Email: rangan.sundaresan@gmail.com**

# ఇందులో

**ముందు మాట**

**వ్యాసాలు**

అమ్మవారి సంబరాలు

ఎన్నికల పరిపాలన

ధరల పెరుగదల

**నాటకం**

తాతగారికి దిగులు!

# ముందు మాట

ఈ ఆఖరి సంపుటంలో మా అక్కయ్య *వింధియా* రాసిన మూడు వ్యాసాలు, ఒకే ఒక నాటకం తెలుగులో అనువదించబడి మీకు అందిస్తున్నాం.

ఈ వ్యాసాలు *స్వదేశమిత్రన్* పత్రికలో ప్రచురమయ్యాయి.

***అమ్మ వారి సంబరాలు*** ఆ పత్రిక నడిపిన ఒక పోటీలో పారితోషికం అందుకుంది.

తక్కిన రెండు వ్యాసాలు -*ఎన్నికల విధానం, ధరల పెరుగుదల* - రాసేముందు అక్కయ్య బావగారితో సంప్రదించినట్టు చెప్పింది. బావగారు సుబ్రహ్మణ్యన్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో ప్రొఫెసరు. అతని వ్యాఖ్యానం విన్న తరువాత వింధియా పామరులకి బోధపరిచినట్టే విధంగా ఈ వ్యాసాలు రాసింది.

***తాతగారికి భయం*** నాటకం గురించి ఏ వివరాలు తెలియవు; అది ఏ సంవత్సరం, ఏ పత్రికలో వెలుబడింది అని కూడా తెలియకపోవడం దురదృష్టం అనాలి.

అక్కయ్య వింధియాకి నాటకంలో ఆసక్తి ఎలా వచ్చిందని నేను ఆలోచించాను, ఇంకా ఆలోచిస్తున్నాను . . .

1920, 1930 లో, K.N. సుందరేశన్, మా నాన్నగారు, నాటకాలు రాసేవారు. మొట్టమొదట అతను రాసినవి All India Radio లో ప్రసారమయ్యాయి. ఆ నాటకాల ఇతివృత్తాలన్నీ సాధారణ, సంసారిక ఘటనలు. అవి నాటక కర్త సరసమైన రీతిలో రాసారు.

ఆ రోజుల్లో విశ్వకవి రవీంద్రనాథ టాగూర్ మన ఇతిహాసాల పాత్రని ఆధారంగా తీసుకొని చాలా నాటకాలు రాసారు. అవి సృజనాత్మక, కాల్పనిక రచనలుగా కీర్తి అందుకున్నాయి. టాగూర్ స్థాపించిన శాంతినికేతన్ లో చదువుకున్న K. చంద్రశేఖర అయ్యర్, బెజవాడ గోపాలరెడ్డి (1907-77) కూడా అటువంటి నాటికలు రాసారు.

మా నాన్నగారికి కూడా టాగూరు నాటక కళలో, అతని రచనా విశేషంలో ఆసక్తి కలిగింది. 1926లో ***కృష్ణుడు-గాంధారి***[1] అనే నాటిక అతను రాసారు. ఆ తరువాత మన ఇతిహాసాల్లోని ఇతర పాత్రలు, ప్రాచీన తమిళ సాహిత్యంలో వర్ణించబడిన కొందరు మహనీయులని ఆధారంగా తీసుకొని ఇరవైకి పైగా నాటికలు రాసారు.

అక్కయ్య వింధియాకి నాటకాల్లోని అభిరుచికి అదే కారణం అనిపిస్తోంది.

*********

---

[1] **అతని ఇంగ్లీషు అనువాదం ఇక్కడ చూడండి:** Microsoft Word - KG1-test-1a.doc (vindhiya.com)

# వ్యాసాలు

# బరంపురం అమ్మవారి సంబరాలు[1]

దేవుని చేరువలో రాజుకీ, పేదకీ బేధం లేదు. దైవ ఆరాధనలో కలిమి లేములకి పక్షపాతం లేదు. మన దేశంలో భగవంతుని సేవకి అనేక పండుగలు, సంబరాలు ఉన్నాయి. వాటికి సంబంధించిన ఉత్సవాల్లో పాల్గొనడానికి ప్రజలకున్న అభిరుచి, శ్రద్ధ ఇంతా అంతా అని చెప్పలేం. గుంపులు గుంపులుగా జనసమూహంలో మెలగడం ప్రజల సహజ స్వభావం. దానితోబాటు భక్తి మార్గానికి దారి చూపడానికి పండుగలు, సంబరాలు ఉన్నాయి.

"చెప్పండి, మనం వెళ్దామా?" అని మా శ్రీవారిని అడిగాను.

"ఒరిసాలో పూరీ జగన్నాధ్ కోవిలకి, రధయాత్రకి పేరుమోసిన క్షేత్రమని నేను విన్నాను. నీకదేం గొప్పగా కనిపించలేదే? మరి ఈ అమ్మవారి సంబరాల్లో నీకెది గొప్పగా కనిపిస్తోంది?" అని అతను కొంచెం నిదానించి నన్నడిగారు.

'ఇది నేను పెరిగిన ఊరులో - ఆ ఊరు వదిలి వచ్చినవరకూ - సంవత్సరాలు, సంవత్సరాలుగా పాల్గొని, ఆనందించిన ఒక పండుగ. అందుకే వెళ్ళాలని ఆశగావుంది. పుట్టినిల్లుకి వెళ్ళాలి, సంబరం కూడా చూడాలి'. ఇది నా మనసులో లేచిన భావన. కాని అది అతనికి చెప్పలేదు.

---

[1] వింధియా తమిళంలో రాసిన ఈ వ్యాసం పండుగలు/సంబరాలు గురించి 'సుదేశమిత్రన్' పత్రిక జరిపిన పోటీలో బహుమతి అందుకుంది.

"ఇవన్నీ మీకు బోధపడవు!" అని మాత్రం చెప్పి తప్పించుకున్నాను.

మా ఊరు అమ్మవారు చాలా శక్తిమంతురాలు. ఆవిడ గురించి నేను మొట్టమొదట విన్న కథలు నన్ను ఎలా ఆహ్లాదించాయి!

అమ్మవారు పుట్టినిల్లుకి వస్తోంది. అందుకే ఈ ఉత్సవం; ఇది మా శ్రీవారికి చెప్తే నమ్ముతారా!

కోవిలలోనున్న దేవి రెండు సంవత్సరాలకి ఒకసారి పుట్టినిల్లుకి వస్తోంది. ఆవిడ రాకని బంధువులు కొనియాడడమే ఈ ఉత్సవం చేస్తోంది.

ఏడువందల సంవత్సరాలముందు మొహిరీరాజు పూర్వీకుల నుంచి దేశిబెహరా కుటుంబం ఈ దేవి పూజకు బాధ్యత అందుకుంది. ఆ తరువాత తరతరాలుగా దేశిబెహరా వంశమే ఇంటి ముందు పందిరిలో దేవిని మంత్రాలతో ఆహ్వానించి ఉత్సవాలు జరుపుతున్నారు. రెండు సంవత్సరాలకి ఒకసారి - అంటే ఒక సంవత్సరం వదిలి ఇంకొక సంవత్సరం - చందాలు వసూలు చేసి, అమ్మవారిని కోవిలనుండి పిలిపించుకొని, సంబరాలకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

దేశిబెహరా కుటుంబానికి అమ్మవారు విశిష్ట దేవత అనవచ్చు; విశిష్ట పడుచు పిల్ల అనికూడా చెప్పవచ్చు. ఆమె నిత్యమూ తమ ఇంటిలో సంచరించే ఒక ఐదారేళ్ళ బాలిక అని వాళ్ళ నమ్మకం. తక్కిన పిల్లలమధ్య అమ్మవారు నల్లరంగు దుస్తులతో వాళ్ళకి కనిపిస్తుందట.

"పాప ఏడుస్తోంది. వెళ్ళి ఉయ్యాల ఊగించి వస్తాను," అని పరుగెత్తుకొని వస్తే, ఉయ్యాల ఆడుతూనే ఉంటుందట; పాప ఏడవకుండా అలాగే నిద్రలోనేవుంది. సరే, "అమ్మవారే ఉయ్యాల ఊపారు, పాప నిద్రపోనీ," అని వాళ్ళు చెప్పుకుంటారట.

ఇంట్లో ఏడుగురు భోజనం చెయ్యాలి. ఏడుగురికి విస్తరాకులు వేసినప్పుడు అమ్మవారికి ఇంకొక విస్తరాకు వెయ్యాలనిపిస్తుందట.

ఇది మా ఆయనకి చెప్తే "ఓ, అలాగా, ఆ ఎనిమిదో విస్తరాకులో అమ్మవారు భోజనం చేసిందన్నమాట!" అని ఎగతాళి చేస్తారు.

'అమ్మవారికి విస్తరాకు వెయ్యాలి', 'అన్నం వడ్డించాలి', 'అమ్మవారు భోజనం చెయ్యాలి,' – మరి దేవి గురించి ఇటువంటి ఆలోచనలు వాళ్ళ హృదయాల్లో గూఢంగా చోటుచేసుకోవాలంటే అదేం అంత సులభమా? నా అమ్మ ఎది తిన్నా, మా నాన్నగారు ఎది కొన్నా, నా గురించి ఆలోచించరా? నేను వేరే ఊరులో ఉన్నాను, వాళ్ళతో పంక్తిభోజనం చెయ్యలేననే కారణంవలన నేను వారి కూతురునికానా?

దేశిబెహరా కుటుంబంకి అమ్మవారు కూతురే; అందులో సందేహమే లేదు. ఇంకొక సంగతి: ఆ ఇంటిలో దేవత ఉంది. అక్కడ నివసించేవారు మనుషులే! ఎవరైనా తోడికోడలు మరుపు, పొరబాటు వలన అమ్మవారికి నైవేద్యం ఇవ్వకపోతే "ఏం, ఎందుకలా చేసావ్?" అని అమ్మవారు అడుగుతుందట. తల్లికి కూతురుమీద అపరిమిత ప్రేమ ఉండవచ్చు, కాని కొన్ని సమయాల్లో ఆ తల్లి అశ్రద్ధగా ఉండడం సహజమే కదా? వాళ్ళ దృష్టిలో అమ్మవారు ఆ ఇంటిలో దేవతగా హతం చెయ్యకుండా, వాళ్ళ ప్రేమానురాగాలు కోరే ఒక బాలికగా

కనబడుతోంది. మరి మా ఊరి అమ్మవారి పేరు శాంతాలమ్మకదా? వదినతో వినయంగా మెలిగే ఒక ఆడబొడుచులాగ, స్వత్తంగా తల్లిని తనకేం కావాలో అది అడిగే కూతురులాగ ఆమె మెలుగుతోంది.

అమ్మవారికి రోజు ఉదయం కొబ్బరికాయ, అంటిపళ్ళు నివేదింపతగిన వస్తువులు. రాత్రివేళ బజారులో కొన్న తినుబండారం. నిత్యమూ ఇదే ఆచారం.

సంబరాలు ఆరంభించిన తరువాత దేశిబెహరా ఇంటిలో నైవేద్యం వండుతారు. ఉడకబెట్టిన కూరగాయలే అమ్మవారికి భక్ష్యప్రదార్థం. వేయింపు, నూనె, నెయ్యి పోగ - ఇవన్నీ నిషిద్ధం.

ఒకరోజు ఇంటికి గాజులవాడు వచ్చాడు. స్త్రీలందరూ గాజులు తొడుక్కున్నారు. ఐదుగురికి అని లెక్కబెట్టి డబ్బు ఇచ్చారట. “ఆరుగురు గాజులు తొడుక్కున్నారు. ఇంకా ఎనిమదణాలు ఇవ్వండి,” అని గాజులవాడడిగాడట. అమ్మవారే ఆరో స్త్రీ అని ఊహించి వెంటనే అతనికి డబ్బు ఇచ్చేసారట.

ఒకరోజు ఉదయం ఒక జట్కాబండివాడు వచ్చి “కూలీ ఇవ్వండమ్మా!” అని అడిగాడట. “నిన్నరాత్రి ఒక అమ్మాయి నా జట్కాలో సవారి చెసింది. ‘ప్రొద్దుటవచ్చి ఇంటిలో అద్దె అడుగు,’ అని చెప్పిందే?” అని వాడు అనగానే మరేం అడక్క డబ్బు ఇచ్చేసారట.

ఇలాంటి ఘటనలు తరచుగా జరుగుతున్నట్లు వినికిడి.

అమ్మవారి సంబరాలు దేశిబెహరా వంశ నాయకత్వంలోనే సాగుతాయి. మహా శివరాత్రికి మరుదినం విశేష పూజలు, వేదిక క్రియలతో ధ్వజస్తంభం స్థాపించుతారు. ఆ తరువాత కలకలగా అమ్మవారు కోవిలనుండి ఉద్భవించడానికి అనుమతి కోరుతూ

నిలబడతారు. కోవిలలో రాత్రి పదిగంటల తరువాత ఐదారుగురు పూజారీలు మంత్రాలు వల్లించుతారు. రెండు గజాల దూరంలో ఒక పళ్ళెం ఉంటుంది; అమ్మవారి విగ్రహం తలమీదనుంచి ఒక మంత్రపుష్పం గబుక్కున పళ్ళెంలో వాలుతుంది; అనుమతికి అదే సూచన. ఆ పుష్పం పైకెగిరి ఆ పళ్ళెంలో రాలడం ఒక అద్భుతమైన దృశ్యం అని అందరూ చెప్పుతారు. కాని అది చూడడానికి అందరికీ సాధ్యమవుతుందా? ఏరోజు, ఏ సమయం పుష్పం వాలుతుందని ఎవరికి తెలుసు? సంబరాలు ఆరంభించి, అమ్మవారి సేవలో అనురక్తి కల, రాత్రంతా జాగరణ ఉన్న కొందరికే ఆ భాగ్యం లభిస్తుంది.

అనుమతి దొరికినవెంటనే అమ్మవారు కోవిలనుంచి బయలుదేరి పుట్టినిల్లుకి వస్తుంది. పందిరిలో ఏడు కుండలతో కలశం పెట్టి ఆవాహన చేస్తారు. సంబరాలు ప్రారంభించాయని ఊరులో ప్రకటన చేస్తారు.

కోమట్లు నివసించే ప్రాంతంలో ఉంది దేశిబెహరావారి ఇల్లు; వాళ్ళందరూ ఒకరికొకరు పోటి పడి, విరాళమిచ్చి సంబరాల వైభవంకి తోడ్పడతారు.

సంబరాల్లో రధాలకి ప్రత్యేకత ఉంది. ప్రతి ఉత్సవానికి కొత్తకొత్త రధాలు నిర్మించుతారు. ఒక వీధికి ఒక రధం అనే రీతిలో అక్కడున్న ప్రజలు చందా వసూలుచేసి మూలధనం సంపాదించుతారు. రావలసిన రధాల్లో ఏదైనా - ఒకటైనా సరే – రాకపోతే అమ్మవారు ఒప్పుకోదట. ఇక రధాల మాటకొస్తే – వాటి వడ్లపని, శిల్ప వైభవం గురించి ఏమంత గొప్పగా చెప్పలేం.

కాని ఆ రధాల్ని శృంగారించే పెద్ద పెద్ద బొమ్మలు, దీపాల అలంకారం, ఆభరణాలూ – అందుకు కావలసిన ధనమూ, కాలమూ ఎక్కువే. రాముడు, పరశురాముడు, రావణుడు, ఆంజనేయుడు, కాళి, చండి – వీరందరూ ఒక రధంకి ఒక మూర్తిగా కనిపిస్తారు. కొన్ని శక్తి దేవతలు పేరుకి తగినట్టుగా భయంకరంగా కనిపిస్తారు. ఆ స్వరూపాలు కల్పించినప్పుడు కొందరు శిల్పులు కళ్ళూ, ప్రాణం పోగొట్టుకుంటారట – అంటే ఆ ప్రతిమని పూర్తిచేసినది ఒకే ఒక శిల్పి కాదు, ఇంకెందరో? దగ్గఱ దగ్గఱగా చూస్తూ, ఒక ప్రతిమని ఒకే శిల్పి పూర్తిచెయ్యడం అరుదు. తమ ఆత్మతృప్తికోసం, అమ్మవారికి సేవ చెయ్యాలనే అత్యాకాంక్షవలన శిల్పులు ఈ కృషికి పూనుకొంటున్నారు.

ఇంకొక విశేషత వేషాలు. పులివేషం అన్నిటికంటే గొప్ప వేషం. మొక్కుకున్న ప్రజలు వేషాలు ధరించి ఉత్సవంలో కలుసుకుంటారు. ఇళ్ళకి వెళ్ళి, వేషం చూపించి డబ్బు వసూలు చెస్తారు. తమ తమ శక్తికి తగినట్టుగా వేషాలు వేస్తారు. ఆ వేషంతోనే అమ్మవారిని దర్శనం చేసినతరువాత వేషం కట్టు విప్పుతారు. పులివేషానికి ఖర్చు ఎక్కువే. బిచ్చగాడు నుంచి ఆరంభించి రాజు, రామ లక్ష్మణులు - అన్నిరకాల మారువేషాలు రధాలపక్కన వరుస వరుసగా నిలబడడం మనం చూడవచ్చు. సంబరాలకు వచ్చిన జనులు అక్కడే గుమిగూడి ఉంటారు.

పులివేషంకి శరీరంలో అన్ని భాగాలనూ వార్నీషు రంగులతో ముంచివేస్తారు. వార్నీషుతోగానీ, కర్పూరతైలంతోగానీ, పసుపురంగు పొడి కలిపి శరీరమంతా చిత్రిస్తారు. రంగుతో చారలను చిత్రిస్తారు.

తలకు మాత్రం పులి ఆకారం తగిలించి కళ్ళకి నల్ల అద్దాలను ధరిస్తారు. రంగులు బిర్రుల బిగదీస్తాయి. చర్మం తీవ్రంగా మండుతుంది. కాని యువకులు కూడా తరచుగా పులివేషం వేసి ఎగిరిగంతులాడడం మనం చూస్తాం. పులి వేషం పక్కనే కదులుతూ ఒకరు విసినకర్రతో బాధను నివారించుతారు. కొన్ని సమయాల్లో కుండలు కుండలుగా నీళ్ళు పోసి తాపాన్ని తగ్గించుతారు. పులివేషధారి ఆటలాడిన తరువాత అలసిపోవడం సహజం. తెలిసినవారింట్లకే వెళ్ళి డబ్బు వసూలు చేస్తారు.

ఇక అందంగా, ఆడుతూ, ఎగురుతూ ఆహ్లాదకరంగా అందరిని రంజింపజేసేది గొడుగుల వేషం. కళ్ళకి నల్లద్దాలు తొడుక్కొని కనిపించే వేషధారిని వెంటనే పోల్చుకోడం కష్టం. చిల్లర పుచ్చుకున్నప్పుడే “అయ్యగారూ, మరెవరూ కాదు, నేనే!” అని పాలవాడు తెలియజేస్తాడు!

వేషధారులుగా దువ్వెనలు, అద్దాలు అమ్మే లంబాడీ స్త్రీలు; అరుదైన మందులు అమ్మే దిమ్మరులు; వీళ్ళందరూ తమ చలాకీతనం సంబరాలకి వచ్చే గ్రామస్తులకు వెల్లడిచేస్తారు. మరికొందరు తమాషాకి ఏమేమో గమ్మత్తులు చేస్తూవుంటారు: పక్కనేవున్నవారి టోపీ, తలపాగ ఊడదీస్తారు.

నవ్వు, హాస్యంతోపాటు, విషాదాంతమైన వేషాలు కూడా ఉన్నాయి: ఉరిశిక్షకి పోతున్న భర్తని చూసి విలపించే భార్య, యిత్యాది. కాని అవి చాలా తక్కువ.

ఉత్సవ సమయంలో వేషధారుల ఊరేగింపు వస్తున్నప్పుడు వారిని చూడడానికి ప్రజలు వీధిలోని కోమట్ల గృహాల్లో, తమకు

పరిచయమైన కుటుంబాలతో కలిసి చూసి ఆనందించవచ్చు. సాయంకాలం ఆరుగంటలకి వెళ్తే రాత్రి ఏడుగంటలకి ఊరేగింపులో అమ్మవారి దర్శనం లభిస్తుంది. పోలీసు రక్షణతో, ఊరి పెద్దల సహవాసంతో అమ్మవారు రావడమే అలవాటు. శాంతాలమ్మ దర్శనం తరువాత మనం ఇంటికి తిరిగి రావచ్చు అలాగే అన్ని వేషాలూ చూడవచ్చు, కాని రథాలు చూడడానికి మనమే నడిచి వెళ్ళాలి. అవి వీధిలోకి రావు. రథాలని గట్టిగా పేనిన తాళ్ళతో లాగే అలవాటు ఇక్కడ లేదు!

ప్రతిదినం రాత్రి ఏడు, ఎనిమిది గంటలకి అమ్మవారు తక్కిన వీధుల్లోకి వస్తుంది. కాని ఊరోగింపులోకాదు. దేశిబెహరా ఇంటి యజమాని తలపై పెద్ద కలశం కనబడుతుంది. తక్కిన తోడికోడళ్ళు, బంధువులు, తక్కిన ఆరు కుండలు - తల ఒకటిగా - నెత్తిమీద మోసుకొని వస్తారు.

కొన్ని వీధుల్లోకి రావడానికి అమ్మగారు సమ్మతించదట. ఎప్పుడో ఒకప్పుడు కదలకుండా అలాగే నిలబడిపోతుందట. ఎందుకు? కోపమా లేక సంతోషమా? మొక్కుకున్నవారు ఎవరైనా దేవి దృష్టిలో అపచారం చేసారా? దేవికి సంతోషం కలిగినప్పుడు పెద్ద కలశం తలమీద గిర్రున తిరుగుతుందట. నాలుగు రాట్నాలు తిరుగుతున్నరథం దగ్గఱ రాగానే అమ్మవారిలో ఆహ్లాదం కనిపిస్తుందట. పుట్టినిల్లు రాగానే బాలికకి ఆనందం అని అనవచ్చా?

సంబరాల ముగింపుకి కూడా అమ్మవారే సమ్మతించాలి. కాని అప్పుడుకూడా అమ్మవారికి పూర్తిగా ఇష్టం లేదేమో? ఆఖరిరోజు కోపంతో ఒకేఒక వీధికి అమ్మవారు దర్శనమిస్తుందట. "నేను

వెళ్తాను, ఇప్పుడే వెళ్ళిపోతాను,'' అనే ఆవిడ హఠం పుట్టినిల్లుకి వచ్చిన ఒక కూతురు మనోభావమని మనం గుర్తుచేసుకోవాలి. కూతురు గర్జన అర్థం చేసుకున్న దేశిబెహరా కుటుంబం ఆ ప్రకారంగా 'సంబరాలు ఐపోయాయి,' అని ప్రకటన చేస్తారు.

ఆ ఏడు కుండలు అమ్మవారి ప్రతినిధులు. కాని ఆఖరు రోజు ఒక ఇంటికి ఒక కలశం అనే లెక్కలో వెయ్యి కుండలు మోసుకువెళ్ళి ఒక ఆకుపచ్చని చెట్టుకింద ఉంచుతారు. ఆ దృశ్యం చూడడానికి ఎలావుంటుంది?

నేనవన్నీ చూడలేదు. రథాలూ, వేషాలూ, దేశిబెహరా ఇల్లూ, పందిరి, వేడుకలు - ఇవే నేను చూసినవి.

కాని సంబరాలు, అవి నడిపే రీతి, అందులో దాగియున్న స్వభావం, పద్ధతి - ఇవన్నీ నా మనసులో చెక్కినట్లున్నాయి. అందువలనే ఈ సంబరాల మహిమ నాకు ఇంకా గొప్పగా కనిపిస్తోంది. చెవులతో విన్నవీ, కళ్ళతో చూసినవీ మనసుకి ఎంత ఇంపుగా ఉన్నాయి!

"నిజంగానా? మీ అమ్మవారికి పుట్టినిల్లంటే అంత ఆకాంక్ష? . . . అదేనా మీ ఊరులో అందరూ చెప్పుకుంటున్నారు?'' అని మావారు అడిగారు. దాక్షాయిణి కథ అతను మరిచిపోయారు కాబోలు . . .

"అవును, నేను చెప్తున్నది ఒడిసా రాష్ట్రంలో దక్షిణచివరలో ఉన్న మా ఊరు బరంపురం అమ్మవారి సంబరాలు గురించే,'' అని గర్వంగా బదులు చెప్పాను.

నాతో మా శ్రీవారుకూడా బయలుదేరారు. పుట్టినిల్లు వెళ్ళడానికి ఏ అమ్మాయి ఇష్టపడదు? అమ్మవారు పుట్టినిల్లు వేడుకలతో నా పుట్టినిల్లు వేడుకలు అతనూ అనుభవించనీ!

********

# ఎన్నికల విధానం

అసలు ప్రజాస్వామ్యం (Democracy) అంటే ఏమిటి? ప్రజలు దాన్ని పూర్తిగా అర్థం చేసుకోవాలి. మన దేశ పరిస్థితి, విశేషత ఏమిటో ప్రతీ పౌరుడు గ్రహించాలి. ఎందుకంటే ప్రజాస్వామ్యం అనేది ప్రజలు, ప్రజలకోసం నడిపే రాజ్య పరిపాలన. జనులందరికీ తమ తమ బాధ్యతలేమిటో తెలియవద్దా? తమకు తామే విధించిన ఆ అధికారంతో దేశంలో రాజ్యపాలన ఎలా సాగుతుందని ఆరసించి చూడవద్దా?

'కొంతమందే పాలకులుగా పుట్టారు, ఇతరులందరూ అధీనులే!' అనే ఉద్దేశం ప్రజాస్వామ్యంలో లేదు. సమత్వం ప్రజాస్వామ్యంలోని విశేషం. చట్టం దృష్టిలో అందరూ సమానం. రాజకీయ వ్యవహారాల్లో పాల్గొని, రాజ్య పాలన నడిపించే ప్రక్రియలో అందరికీ వాటా ఉంది. రాజత్వం ఏలుతున్న ఇంగ్లాడు, జపాన్ వంటి దేశాల్లో రాజులే నాయకులుగా ఉన్నా అక్కడ ప్రజల అభిరుచికే ప్రాధాన్యం ఉందని గుర్తు చేసుకోవాలి.

మహారాజులు లేని దేశాల్లో ప్రజాస్వామ్యంకి బదులు సర్వాధికారం అనే రీతిలో నియంతృత్వం సాగడమూ జరుగుతోంది.

కాని మన భారతదేశంలో మనం అనుభవించేది ప్రజాప్రభుత్వం; ఇక్కడ ప్రజల అంగీకారంతో రాజకీయం జరుగుతోంది.

మరి రాజ్యపాలనలో మన బాధ్యతలు మనం ఎలా నెరవేర్చుతున్నాం?

మన దేశం చాలా విస్తారమైనది; ప్రజలందరూ ఒకోచోట గుమిగూడి న్యాయశాసనం చెయ్యడం వీలుకాదు. అందువలనే కొందరిని మన ప్రతినిధులుగా మనం ఎన్నుకుంటాం. వాళ్ళ ద్వారా మనం పరిపాలనలో పరభారిగా పాల్గొంటాం. మన ప్రతినిధులే తరచుగా శాసన సభల్లో చట్టం విధించి అధికార వర్గంకి దోహదం చేస్తారు. ప్రజల అభిప్రాయమే శాసన సభ అభిప్రాయం, ధర్మం.

ప్రజల ప్రతినిధులుగా అధికారం పొందిన కొందరు ప్రజల క్షేమం మరిచిపోయి స్వార్థాశయంతో పొరబాటు చెయ్యడమూ జరుగుతుంది. అలాంటప్పుడు ప్రజలు

కేకలుపెట్టి, గుమిగూడి, తమ అసంతృప్తిని తెలియజేసి ఆ ప్రతినిధులని వెళ్ళగొట్టడమూ జరుగుతుంది.

ఇటువంటి హక్కులు, స్వాధికారంతో ప్రజలు తృప్తిగా జీవించడం జరుగుతోంది. ప్రభుత్వం అంటే కటువుతో ఏకీభవించక ప్రజలు సంతోషంతో ఆధరణ చూపిస్తారు. అక్కడ తిరుగుబాటు, విప్లవంకి చోటు లేదు. క్రమేణ దేశంలో శాంతి, పురోగమనం వ్యాపించుతాయి.

మనం మన ప్రతినిధులని ఎన్నుకొని వారిద్వారా రాజ్య పరిపాలనలో పాల్గొనడానికి మనకి వోటు అధికారం ఉంది. పేదలు, ధనవంతులు, అన్ని రాజకీయ పక్షాలు, ఆడ, మగ - అనే భేదం లోకుండా అందరికీ ఈ వోటు అధికారం ఉంది. ఇదే సర్వజన వోటు అదికారం. అల్పసంఖ్యాక వర్గంకి చెందిన రాజకీయ పక్షాలకికూడా వారి జనాభాకి తగినట్టుగా శాసన సభల్లో చోటు ఉంది.

'దేశంలో ప్రజాస్వామ్యం, సర్వజన వోటు అదికారం ఉంటే మాత్రం చాలదు!' అని కొందరి వాదం. అవును మరి; ఈ లోకంలో సంపూర్ణత అనేది ఎక్కడా లేదుకదా? చంద్రుడులోకూడా కళంకాలున్నాయి.

అసలు పామరులు - అధికసంఖ్యంలో ఉన్న ప్రజలు - రాజ్యపరిపాలన సరిగ్గా చెయ్యగలరా? పరిపాలనలోని సూక్ష్మభేదాలు గ్రహించగలరా? పామరుల రాజ్యం వట్టి బూటకంగా మారిపోతే? పామరుడు తనకంటే ఎక్కువగా ప్రజ్ఞ కనిపించే ఇతరుల సేవని మెచ్చుకుంటాడా? 'నాకేగాని ఆ హోదా ఉంటే? . . . "? అనే ఆలేచనలో అతను పడిపోతే ఆ తరువాత ఏమౌతుంది? అన్నిటికీ వాదం, ఆక్షేపణ అంటే అసలు పరిపాలన సాగడం ఎలాగ సాధ్యం? ఎన్నికల సమయంలో ఘోషణలు వల్లించుకుంటూ కార్యసాధనకి అరికట్టేవారు ప్రజాస్వామ్యంకి తప్పనిసరి అనవచ్చా?

ఈ ప్రశ్నలన్నీ ప్రజాస్వామ్యంని సవాలు చేసే ప్రశ్నలు; ఇవే ప్రజాస్వామ్యంలోని కొరతలు.

కాని అవేం వశపడని పెద్ద ప్రశ్నలు కావు.

ఎందుకంటే లౌకిక జ్ఞానం, రాజకీయ విచారశక్తి - వీటికి ముందు నుంచి పామరులలో అధికపక్షంవారికి లోకజ్ఞానం ఉంది. చదువని ఏమాత్రం ఎక్కువగా లేకపోయినా దేశంలో జరిగే ఘుటనలు, దేశంకి ఎది మంచిది, చెడ్డది అనే

అవగాహన, క్రమేణ పరిసరాల్లో కనిపించే మార్పులు - ఇవన్నీ గ్రహించే శక్తి పామరులకి ఉంది; రాజకీయ సంస్థల నిర్వహణ, వాటి పాలనకి తమకున్న బాధ్యత గురించి గర్వమూ ఉంది. ఆ జ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది. అదే పామరుల ఆసక్తిని బలపరచి దేశభక్తికి దోహదం చేస్తుంది.

చెరశాలలోని నేరస్తులు, పిచ్చిపట్టినవారు, వయస్సు ఇరవై ఒకటి నిండని ఆడ, మగవారు - వాళ్ళెవరూ ఈ సర్వజన వోటు అధికారంకి అర్హులుకారు; వారివలన దేశానికి ఏ హానీ లేదు.

అల్పసంఖ్యాక వర్గంవారిని, కొన్ని ప్రాంతీయ ప్రజలని వదలిపెట్టడం న్యాయం కాదు. వాళ్ళ కోరికలు నిరాకరించడం పొరబాటు. భారతమాత పౌరులందరినీ ఒకే ధోరణిలో చూడాలి; సవతితల్లిలాగ పక్షపాతం చూపించకూడదు.

పామరులు వెనుకంజవేసేవారుగా ఉండవచ్చు. మానసిక వైకల్యంతో బాధపడే పిల్లలనే తల్లి ఇంకా ఎక్కువ శ్రద్ధతో సానుభూతి చూపి వాళ్ల మానసిక వృద్ధికి దోహదం చెయ్యాలి. వాళ్ళ పురోగమనంకి వసతులు సమకూర్చాలి. ఐదేళ్ళ పిల్లవాడికి నడవడం తెలియకపోతే వాడి కాళ్ళని కట్టివేయకూడదు; చికిత్స, ఆదరణ ఇవ్వాలి.

పేదలకి భోజనం అని ఎది ఎప్పుడు దొరికినా సాధారణంగానే ఉంటుంది. ధనవంతుల భోజనం నిత్యమూ విందు భోజనంగానే ఉంటుంది. పేదలకి ధనవంతుల షడ్రుచుల ఆహారంగురించి రవ్వంతైనా అవగాహన లేదు. ధనవంతులకి పేదల తిండిగురించి ఏ ఊహ లేదు. ఇదెంత శోచనీయం!

ప్రజాస్వామ్యంలో సర్వజన వోటు మూలంగా జరిగే ప్రాతినిధ్య పరిపాలనలో అసంతృప్తికి, అజ్ఞానంకి తావు లేదు. క్రమేణ దేశం యోగ్యత పెరుగుతుంది.

మనం ప్రజాస్వామ్యంలోని లోపాలు గుర్తుచేసుకొని, హెచ్చరికతో వాటినుంచి తప్పించుకొని, ముందుకు సాగాలి. మనకి లభించిన వోటు అధికారంని చెలాయించడానికి త్వరలో అవకాశం వస్తోంది; దేశమంతా ఎన్నికలు రాబోతున్నాయి.

మన ప్రయత్నం ఫలితం మనమే అనుభవించాలి. ఎన్నికల తరువాత రాబోయే సమస్యలగురించి మనం ముందుగానే ఆరసించడం సముచితమైన పని.

అంతేకాదు, అది ఒక అగత్యమైన పని కూడా. స్వార్థం లేకుండా మనం చేసే కృషి మన దేశాభివృద్ధికి దోహదం చేస్తుంది.

సర్వజన వోటు అదికారంతో స్థాపించబడిన సభలు రెండు.

మనం మన రాష్ట్రాలలో ఎన్నుకున్న ప్రతినిధులు ఉన్న సమూహంకి 'రాజ్య సభ' అని పేరు. ఇక మనం మన దేశంలో ఎన్నుకున్న ప్రతినిధుల సమూహంకి 'కేంద్రీయ పార్లమెంట్ లేక చట్టసభ' అని పేరు.

చాలా పెద్ద దేశాల్లో ఈ చట్ట సభ ఇలాగ రెండు విభజనలుగా ఉంటుంది; చిన్న దేశాల్లో ఈ ఎడబాటు లేదు.

ఈ చట్టసభల్లో ఎగువ సభ, దిగువ సభ అని **రెండు** శాఖలు ఉన్నాయి. దిగువ సభ సర్వజన వోటు ద్వారా ఏర్పడింది. ఎగువ సభ ప్రజలకోసం రాష్ట్రీయ ప్రతినిధులని ఎన్నుకుంటుంది. అంటే మనం సూటిగా, పరభారిగా, చట్టసభని స్థాపించుకున్నాం అన్నమాట.

రాష్ట్రీయ శాసన సభలు, పార్లమెంటుకి చెందిన రెండు శాఖలు, వోటు ద్వారా మన దేశం రాష్ట్రపతిని ఎన్నుకుంటాయి.

రాష్ట్రపతి రాష్ట్రీయ నాయకులని (Governers) నియమించుతారు. అతనే మంత్రులు, ప్రధాన మంత్రి ఉన్న ఐక్య శ్రేణిని స్థాపించుతారు.

రాష్ట్రపతి నియమించిన రాష్ట్రీయ నాయకులు తమ తమ రాష్ట్రాల్లో మంత్రి సభలు స్థాపించుతారు.

చట్టం అమలుచేసే న్యాయస్థానాలు కూడా రాష్ట్రపతి నియమించుతారు. దేశ నేతలు, మంత్రులు, రాజ్యాంగ నియామకంకి కట్టుబడి ఉంటారు. రాష్ట్రపతి, ఐక్య మంత్రి సభ, ఐక్య చట్టసభ నియమాలని అనుసరించుతారు.

ప్రజలు సృష్టించిన ఈ రాష్ట్రీయ శాసన సభలు, పార్లమెంటు రాజ్యపరిపాలనని సరిదిద్దుతున్నాయని మనకి బోధపడుతుంది.

దేశ రక్షణ, సైన్యం, రైలు దారి, తపాలా వర్తమానం, విదేశీ వర్తకం, విదేశవ్యవహార రాజనీతి - ఇవన్నీ యావత్తు దేశానికి ముఖ్యమైన అంశాలనే కారణాలవలన వీటికి బాధ్యతలు కేంద్ర ప్రభుత్వమే వహించుకుంది.

దైనిక వ్యవహారాల్లో ప్రజలకి సంభందించిన అంశాలు - ఆహారం, విద్య, క్షేమం, వ్యవసాయం, లలిత కళలు, న్యాయం - ఇవన్నీ రాష్ట్రాలవశమే ఉంటాయి.

కొన్ని అంశాలు రెండు ప్రభుత్వాలకీ - కేంద్ర, రాష్ట్రీయ పరిపాలనలో- ఉన్నాయి. మరికొన్ని అంశాలు - సమయంకి తగినట్టుగా - తమంతట తామే పరిష్కరించుకోడానికి హక్కు ఉంది. అలాగే కొన్ని అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్రపతి తన సొంత నిర్ణయంతో ప్రకటనలు చెయ్యడమూ జరుగుతుంది. రాష్ట్రపతి ప్రజల కోరికతో ఏకీభవించాలి, కాని అదికారం చలాయించడంలో అతనికే ప్రాధాన్యం. అందువలనే అత్యవసర పరిస్థితుల్లో అతను వాదం, ఘర్షణ, కాలయాపనం లేకుండా పనిచెయ్యగలరు.

రాష్ట్రాల్లో విభేదం లేనప్పుడు శాసన సభల్లో నెరవేర్చిన మసోదా సులభంగా చట్టమౌతుంది. కాని ఆ ఎడబాటు ఉన్నప్పుడు ఆలస్యం తప్పదు. దిగువ సభలో నెరవేర్చిన మసోదాని ఎగువ సభలో ప్రతివాదం చెయ్యవలసివస్తుంది. ఎగువ సభ తన నిర్ణయంతో ఆ మసోదాన్ని మళ్ళీ దిగువ సభకి పంపుతుంది. ఆ దిద్దుపాటులని అంగీకరించడమా లేక నిరాకరించడమా అనే హక్కు దిగువ సభకి ఉంది. రెండు సభలూ ఏకీభవించకపోతే ఆఖరికి దిగువ సభకే అంగీకారయోగ్యత ఉంది.

రాష్ట్రీయ శాసనసభల్లో మాత్రమేకాదు, పార్లమెంటులోనూ సరాసరి ఇలాగే జరుగుతుంది.

ప్రజలు వోటుమూలంగా సూటిగా ఏలుకున్న దిగువ సభకి బలం ఎక్కువ.

నెరవేర్చే అధికారం, హక్కు, మర్యాద కల ఒక కోడలుతో దిగువ సభను పోల్చవచ్చు. పెద్దల స్థానంలో ఏలుతున్న ఒక గణ్యమైన అత్తగారులాగ అన్నమాట!

"మా ఆయన దోసకి మసాలా కూర కావాలంటున్నారు," అని కోడలు అత్తగారికి చెప్తోంది. "వాడికి అసలు మసాలా వాసన నచ్చదు. చట్నీ వడ్డించు!" అని అత్తగారి సందేశం. భర్త అడిగినది మసాలా కూర అని కోడలు వక్కాణించి చెప్పినా అత్తగారుకి నమ్మకం రాదు." నాకు తెలుసు వాడికేం ఇష్టమో" అని అంటుంది ఆవిడ. "నేను చూస్తున్నానుగా అతనికేం ఇష్టమో?" అని కోడలు తనే నిశ్చయించి భర్త కోరిన మసాలా కూర వడ్డుంచుతోంది; వీలు పడితే చట్నీకూడా వడ్డించుతోంది. అది సాధ్యం కాదంటే బాధపడదు.

ఇదొక కుటుంబంలో జరిగే ఘటన; దిగువ సభలో ఒక మసోదాని శాసనం చేసే ప్రయత్నంకి ఇదొక ఉదాహరణ.

మసోదాలు ఎగువ సభలో ఆరంభించడమూ జరుగుతుంది. ఎగువ సభలో నెరపేరిన మసోదాలు దిగువ సభ ఏకీభవించిన తరువాతే చట్టమౌతాయి. దిగువ సభ సవరణలకి, నిశ్చయంకి శక్తి ఎక్కువ. ఎందుకు? అది పౌరులు స్థాపించిన సభ కనుక.

ఎన్నికల సమయం మనం అభ్యర్థుల ఆడంబర ప్రచారం, వాగ్దానాలు, వాక్పటిమ అన్నీ చూస్తాం. వాటి దురాకర్షణకి లొంగకుండా అభ్యర్థుల జ్ఞానం, వారి రాజకీయ పరంపర ఆరసించి ఎన్నుకుందాం.

ప్రజలు కోరేది దేశంకి శ్రేష్టత్వం. దేశంలోని రాజకీయ పక్షాలు కోరేదీ అదే. ఎన్నికల లక్ష్యం అదే; మన దేశం అభివృద్ధికి అదే ఆధారం.

కాని ఆ లక్ష్యం సాధించే మార్గంలోనే భేదాలున్నాయి. రాజకీయ పక్షాలు వేరు వేరు త్రోవల్లో సాగుతాయి, పని చేస్తాయి.

ఎది శ్రేష్టమైన తోవ? ఏ రాజకీయ పక్షం మన దేశం పరువు ప్రతిష్టలకి దోహదం చేస్తుంది? శాంతి నిలబెట్టుతుంది?

ఏ రాజకీయ పక్షాలమీద మనకి దృఢమైన నమ్మకం ఉందో ఆ ఆ పక్షాల తరపున నిలబడే అభ్యర్థులలో యోగ్యత ఉన్నవారుని మనం ఎన్నుకుందాం.

ప్రతీ పక్షంకి వేరే వేరే వోట్లపెట్టి ఉంటుంది, ఆ పక్షంకని ఒక చిహ్నం కూడా ఉంటుంది. మన వోటు ఇతరులకి తెలియకుండా ఉండడానికి ఈ పెట్టెలు తోడ్పడతాయి.

అభ్యర్థులలో ఒక జమిందారు ఉన్నారంటే అతని దగ్గర పనిచేసే ఒక పేద నౌకరు తనకిష్టమైన అభ్యర్థికి ధైర్యంగా వోటు చెయ్యవచ్చు. ఇదే రహస్యంగా వోటు వెయ్యడంలో ఉన్న విశేషం. ప్రతీ ఊరులోనూ, ముఖ్యమైన ప్రదేశాల్లో, సెలవు దినాల్లో ఎన్నికలు సాగుతాయి.

ఎన్నికల మూలం ప్రజలు ఆశిందేవి ఇవి: బతుకు తెరువు, పారిశ్రామిక అభివృద్ధి, వ్యక్తిగత స్వేచ్ఛ, దేశాభ్యుదయం, సాంస్కృతిక పురోగమనం, సుఖ జీవితం.

తమ తరపున, తమకు తామే ఎన్నుకున్న ప్రతినిధులు ఈ సమస్యలని పరిష్కరిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు; అందుకే ప్రజలు వారికి ఆ బాధ్యత ఇస్తున్నారు. ప్రతినిధులు తమ ధర్మం మరువకూడదు.

ప్రజల క్షేమంకని ప్రతినిధులు విధించిన నియమనిబంధనలు అమలు చెయ్యడానికి రాష్ట్రీయ మంత్రి వర్గాల కృషికి తన అంగీకారం రాష్ట్రపతి తెలుపుతూ ముద్ర వేస్తారు.

రాష్ట్రపతి, అతని బృందంలోని సిబ్బందులు రాజ్యాంగ వ్యవస్థని రక్షించడానికి బాధ్యతాయుతులు.

పౌరులుగా మన కర్తవ్యం ఏమిటి? మన ప్రతినిధుల మూలం మనం రాజ్యపాలనని చక్కగా పోషించుకోవాలి.

ఎన్నికలు మన దగ్గర ఎదురుచూసే సేవ మనం మన రాజ్యపాలనని సరిదిద్దుకోవాలి, చక్కబెట్టుకోవాలి.

సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాత్మక ప్రశ్నలు, మాట తీరు, వ్యక్తిగత అభిరుచులు, దైవ ఆరాధన - వీటిలో స్వతంత్రత; ఇక విద్య, విజ్ఞాన రంగాల్లో గౌరవం, ఖ్యాతికి అనుగుణంగా మన రాజ్యపాలనకి ఎన్నికలు తగిన సాధనం అని మనం గుర్తు చేసుకోవాలి.

********

**(మూలం ప్రచురణ: స్వదేశమిత్రన్, డిశంబరు 12, 1951)**

# ధరల పెరుగుదల

వీధిలో కాయలమ్మేవాడు నారింజలు అమ్ముతూ వెళ్తున్నాడు. ఇంటి నడవలో బెంచీలో కూర్చొని భర్తతో మాటాడుతున్న జానకి, సంభాషణ ఆపి అమ్మేవాడు కూతలు విన్నది; వాడి కంఠధ్వని మెల్లమెల్లగా గాలిలో కలిసి మందమైంది.

“నారింజ పళ్ళ సీసన్ అప్పుడే వచ్చేసిందా?” అని ఒక ప్రశ్న అడిగి జానకి కొంచెం ఆగింది. “వచ్చినా ఇంత డబ్బు ఇచ్చి ఎవరు కొంటారు? అబ్బా, రోజులు ఎలా మారిపోయాయ్! ఆ రోజుల్లో డజను డజనుగా నారింజలు కొనడం నాకు గుర్తుంది, ఇప్పుడేమో అర డజను కొనడం పెద్ద ప్రశ్నగా ఉంది! ఈ నారింజలకి వచ్చిన హోదా ఎలా వర్ణించడం?” అని తనకు తానే నొచ్చుకుంది.

జానకి అలా మాటాడడం సహజం, అందువలన ఆమె భర్త ఏమీ అనలేదు; జానకి కొంచెం సేపు తన మానసిక వ్యధతో మరేం అనక ఊరుకుంది.

ఆమె వాలకం గమనించి రాఘవన్ “నారింజలకి ప్రత్యేకంగా ప్రతిష్ట వచ్చేసిందనుకున్నావా? అలాగేంకాదు! డబ్బుకి మహత్వం తగ్గింది, అదే కారణం, తెలుసునా?” అని అడిగాడు.

“అవునులెండి . . . ఈ రోజుల్లో ‘పది రూపాయలా లేక నూరు రూపాయలా?’ అని అడగాలనిపిస్తోంది . . . ”

“అవును . . . ‘ధరలు పెరిగిపోయాయి!’ అని మనం అంటున్నాం . . . అంటే డబ్బు విలువ తగ్గిందన్నమాట! . . . డబ్బంటే ఏమిటో తెలుసా? ఏదీ, చెప్పు, చూద్దాం!”

రాఘవన్ కాలేజీలో ఆర్థిక శాస్త్రం (Economics) బోధించే ప్రొఫెసరుగా పని చేస్తున్నాడు. భార్యకీ ఆర్థిక విషయాలు గురించి కొంచెం చెప్పాలనుకున్నాడు.

“డబ్బంటే ఏమిటో నా మనసుకి తెలుసులెండి . . . కాని ఎలా చెప్పాలో తెలీదు . . . ” అని జానకి అనగానే రాఘవన్ తన పాఠం మొదలుబెట్టాడు:

“డబ్బు మన జీవితంకి అత్యవసరమైన ఒక సాధనం. డబ్బుతో మనం అనుభవించే ఫలంకోసమే అది కావాలని మనం కోరుతాం. డబ్బు డబ్బుగా ఉంటే ఎవరికి లాభం? సొమ్ముంటే మాత్రం తినడం, సింగారించుకోవడం సాధ్యం కాదే?

డబ్బుంటే దాని మూలం మనకి కావలసిన వస్తువులు కొంటాం, సేవలు అనుభవించుతాం. ధనం అన్న మాట వినగానే కొందరు జ్ఞానులు మొహం ముడుచుకుంటారు, అసహ్యించుకుంటారు. నిజం చెప్పాలంటే ధనమే స్వార్థం లేని వస్తువు. దానికి అహంకారం లేదు. దానికున్న గొప్పతనం ఇతరులకి అది చేసే సేవ వలనే. చెల్లని నాణెం వలన మనకేం లాభం, చెప్పు!

వస్తువుల విలువని కొలిచేది డబ్బు. ఒక వస్తువు విలువ, దాని ధరతో సమానం కాదు. ధర వేరు, విలువ వేరు. ధర మారవచ్చు, విలువ మారదు.

నారింజలు అమ్మేవాడు ఒక డజను రెండు రూపాయలకి అమ్మాడనుకో, దానివలన వచ్చే డబ్బుతో తనకి కావలసినది కొనుక్కోవాలని అనుకుంటాడు. ఐతే వాడికి కావలసిన వస్తువుల ధర రెండింతలుగా పెరిగిపోయిందనుకో: నారింజల ధర ఇప్పుడు డజను నాలుగు రూపాయలు. అంటే నారింజల హోదా పెరిగిపోయిందా? లేదు. ఒక డజను నారింజల మూలం మనం తీర్చుకొనే దాహం, దాని వలన మన ఆరోగ్యంకి ఎది మంచిదో - అది అలాగే ఉంటుంది. కాని పండ్లకి మనం ఇచ్చే డబ్బు విలువ సగమైపోయింది. డబ్బు విలువ దాని కొనుగోలు శక్తి మీద ఆధారపడివుంటుంది. ఎక్కువగా డబ్బు ఇచ్చి ఎదైనా కొన్నామంటే దాని విలువ తగ్గిందన్నమాట. తక్కువగా ఇచ్చి కొంటే దాని విలువ ఎక్కువ. అంటే వస్తువుల ధరలు పెరిగితే డబ్బు విలువ తగ్గిందని గుర్తుచేసుకోవాలి."

"నేనేమంటున్నానో తెలిసిందా, బోధపడిందా?" అని రాఘువన్ మళ్ళీ ఆడిగాడు.

"తెలిసిందిలెండి, కాని బోధపడలేదు!" అని జానకి సణుగ్గుంది.

"సరే, విను, చెప్తాను," అని రాఘువన్ మళ్ళీ ఆరంభించాడు.

"జనులు నానా విధాలుగా డబ్బు వాడుతారు. టోకుధర (Wholesale) వ్యాపారులు పూర్తిగా వస్తువులు కొంటారు. యజమానులు నౌకరులకి జీతం ఇచ్చి తమ వ్యాపారం నడుపుతారు. గృహస్తులు కుటుంబంకి కావలిసినవి కొంటారు.

సిమెంటు అమ్మే వర్తకుడు తన సొమ్ముతో ఎన్ని మూటలు సిమెంటు కొనాలని అంచనా వేస్తాడు; యజమానుడు తన నౌకరులకి ఎంత జీతం ఇవ్వాలని నిర్ణయించుకుంటాడు; ఇక గృహస్తుడు తన జీతం ఎంతవరకు తన కోరికలకి దోహదం చేస్తుందని ఆలోచిస్తాడు. ధనం విలువ దాన్ని ఉపయోగించే వ్యక్తికి తగినట్టుగా ఉంటుంది. 'ఇంత డబ్బు' అని నిర్ణయించి, 'ఇది రెండు మూటల

సిమెంటుకి సమానం,' లేక 'ఇది ఒక నౌకరు జీతం,' లేక 'నాలుగు కిలోల కందిపప్పుకి ఇది సమానం,' అని వక్కాణించి చెప్పడం సరే అనవచ్చా?"

(ఇప్పుడు జానకి జోక్యం చేసుకుంది: "అలా అనడం తప్పు కాదే? నాకూ డబ్బు విలువ అలాగే కనిపిస్తోంది. ఎనిమిది సంవత్సరాలముందు రెండు మూటలు కొన్న సొమ్ము ఇప్పుడు సగం మూటకికూడా చాలదే?" అని ఆవేశంతో అడిగింది.)

"అవును. అందువలనే డబ్బు విలువ నాలుగింతలు తగ్గుపైందని నీకు తెలిసింది, అవునా? ధరలు పెరుగుతున్న విధం, డబ్బు విలువలో హెచ్చుతగ్గులు ఆరసించడానికి ఇది ఒక మంచి మార్గం!" అని రాఘవన్ చిరునవ్వుతో అన్నాడు.

"వస్తువుల ధరల్లో హెచ్చుతగ్గులు చూసి డబ్బు విలువని నిర్ణయించడమనేది ఇప్పుడు ఒక పద్ధతిగా ప్రభుత్వం వాడుకలోనూ ఉంది. అందుకు ఒక సంవత్సరం ఆధారంగా ఎన్నుకుంటారు. ఆ సంవత్సరం స్థిమితమైన - ఎగుడు దిడుగులు లేని - ఆర్థికవ్యవస్థలో ఉండాలి; అది యుద్ధం, కరువు పరిస్థితులకి ముందుగా ఉండాలి. ఒక ఉదాహరణ: 1930 లో కరువు, అంతకు ముందు 1929. రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభించడానికి ముందు 1939. ఆ రోజుల్లో చాలా ముఖ్యమైన వస్తువుల ధరలు ఆ ఆ సంవత్సరాల్లో ఎలాగున్నాయ్? ఆధారంగా నిర్ణయించిన సంవత్సరంలో వస్తువుల సరాసరి ధర ఎంత? ఇప్పుడు అది ఎన్నివంతులు ఎక్కువైంది? ఐదువంతులా? అంటే డబ్బు విలువ ఐదువంతలు తగ్గిందన్నమాట.

("నువ్వు మాత్రం కాదు. ప్రభుత్వం, ఆర్థిక వేత్తలుకూడా అలాగే ఆర్థిక పరిస్థితిని విమర్శించుతున్నారని నీకు తెలుసా? నేను చెప్పేది బోధపడిందా?" అని రాఘవన్ అడిగాడు.)

"బోధపడిందిలెండి. కాని అవేం నాకు వద్దు! అసలు ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? డబ్బు విలువ ఎందుకు తగ్గుతోంది? అదేదో నాకు కొంచెం బోధపడితే సంతోషిస్తాను."

"సరేలే, చెప్తాను, విను!" అని రాఘవన్ ఉత్సాహంతో ముందుకు సాగాడు:

"ఇలాగ ధరలు పెరిగి డబ్బు విలువ తగ్గితే 'డబ్బుకి చలామణి తగ్గింది' అని అంటారు.

"మనం వస్తువుల ధరలు, డబ్బు విలువ చూసి అల్లాడిపోతున్నాం, డబ్బుకీ అదే అవస్థ అన్నమాట!" అని జానకి గొణుగ్గుంది.

("ఆ ప్రశ్నలేవో అడిగి, ఆఖరికి నువ్వే జవాబు కూడా చెప్తావ్. చూడు, నీ నోటినుంచే జవాబు వినిపిస్తాను!" అన్నాడు రాఘవన్.)

"ఈ రోజుల్లో మనం డబ్బుని నీళ్ళలాగ ఖర్చుపెటుతున్నాం. డబ్బుకి విలువ బాగా తగ్గిందని మనకందరికీ తెలుసు.  యుద్ధకాలంనుంచి, ఆ తరువాత, ఇంతవరకూ, ధరలు పెరుగుతూనే ఉన్నాయి . . .

ఇప్పుడు దేశంలో డబ్బుకి చలామణి తక్కువ. అందుకు కారణం ఏమిటి? వస్తువులు కొనడానికి డబ్బు కావాలి. డబ్బు గిరాకీ వస్తువుల మీద ఆధారపడివుంటుంది. గిరాకీ ఎక్కువైతే చలామణి తగ్గుతుంది.

యుద్ధకాలంలోనూ, దాని తరువాతకూడా ప్రభుత్వం చాలా కరెన్సీ నోట్లు ముద్రణ వేసారు. అలా చెయ్యడానికి అవసరం ఏర్పడింది. యుద్ధకాలంలో సమాజంలో అన్ని సంస్థలూ యుద్ధంలో జయంకోసం పని చేసాయి. జనులు అత్యవసర వస్తువులు దొరకక బాధ పడ్డారు. జనులు పోటీపడడంతో వస్తువులకి గిరాకీ వచ్చేసింది. జనులు ధరలగురించి లెక్కచెయ్యలేదు. ధరలు పెరిగాయి. ఎగుమతులు ఎక్కువయ్యాయి, దిగుమతులు తగ్గాయి. స్వదేశంలో వస్తువులు అరుదైపోయాయి . . .

యుద్ధం ముగిసిన తరువాత కూడా నోట్ల చలామణి తగ్గలేదు. ప్రభుత్వంకి ఖర్చులు ఎక్కువైపోయాయి. జనుల పరిస్థితి కూడా అలాగే ఉంది. ప్రభుత్వం ప్రజల సేవకి, వస్తువులకి చేసే ఖర్చులేవీ తగ్గించలేదు. ప్రజలూ తమ ఖర్చులు ఆపలేదు. ఎగుమతులకోసం చెయ్యవలసిన ఖర్చులు వినాయింపుగా సాగాయి . . .

నోట్ల చలామణి తగ్గడంతో అందకరి ఖర్చులూ ఎక్కువైపోయాయి. అందువలన ప్రజల ఆదాయం ఎక్కువైంది; ప్రజలు తమకి కావలసిం వస్తువులు కొనడం తగ్గించుకోలేదు.

("ఖర్చులు ఎక్కువైయ్యాయి, నిజం. ఆదాయం ఎలా ఎక్కువైంది?" అని జానకి ఇప్పుడు ఎదురు ప్రశ్న వేసింది.)

"ఒకరి ఖర్చు ఇంకొకరికి ఆదాయం. నవ్వు మనగురించి మాత్రం ఆలోచించకూడదు. 'మధ్యతరగతి కుటుంబాలన్నిటికీ ఇదొక దెబ్బ!' అని గుర్తు చేసుకోవాలి!" అని రాఘవన్ హెచ్చరించాడు.

"జనులు డబ్బు పొదుపు చెయ్యడం మానుకున్నారు, డబ్బు చలామణి పెరిగిపోయింది, దేశంలో వస్తువుల మొత్తం తగ్గిపోయింది. దాని ప్రభావం వేరే వేరే శ్రేణిలో ఉన్న ప్రజలని వేరే వేరే విధంగా బాధించడం జరుగుతోంది. సమాజంలోని జనులని -డబ్బు ఇచ్చేవారు, డబ్బు అందుకొనే వారు - అని రెండు వర్గాలుగా గుర్తించుకున్నాం అనుకో. డబ్బు ఇచ్చేవారు ఒక రొక్కంని దాన్ని జీతంగానో, కూలిగానో ఇచ్చారంటే, ధరల పెరుగుదల వలన దాన్ని అందుకొనేవారు దాని విలువ తగ్గిందని అర్థం చేసుకుంటారు."

("నాకేం బోధపడలేదు!" అని జానకి సణుగ్గుంది.)

"పది సంవత్సరాలముందు కేశవన్, ఒక ఒడంబడికని అనుసరించి ఒకతని దగ్గర పదవేలు రూపాయలు అప్పు తీసుకున్నాడనుకో; దానితో ఒక పెద్ద ఇల్లు కట్టుకున్నాడు. ఆ డబ్బుని ఇప్పుడు వడ్డీతో చెల్లించుతున్నాడు. అప్పు ఇచ్చిన అతను ఇప్పుడు ఆ డబ్బుతో ఒక చిన్న ఇల్లు మాత్రం కట్టుకోడం మనం చూస్తాం. ఇప్పుడు అతను అందుకున్న రొక్కం విలువ తగ్గిపోయిందే?

"ధరలు విపరీతంగా పెరిగితేనే వ్యాపారులకి, పెట్టుబడిదారులకి మంచి లాభం దొరుకుతుంది. కాని అదీ ధరల పెరుగుదలకి తగినట్టుగా కనిపించదు.

"స్థిరమైన జీతంతో పనిచేసే ఉద్యోగులకి అదనం, కరువు భత్యం తక్కువగానే దొరుకుతాయి. వాళ్ళందరూ ఎక్కువగా బాధపడతారు."

("మనలాంటి వాళ్ళు!" అని జానకి గొణుక్కుంది.)

"యుద్ధం తరువాత అందరూ యధాస్థితి ఎదురు చూసారు. కాని యుద్ధం ఆగి, ప్రభుత్వం నియమాలు సడలించిన తరువాతకూడా డబ్బు విలువ బాగా తగ్గిపోయింది. యుద్ధకాలంలో ధరల కట్టుబాటుతో డబ్బు విలువ స్థిరంగానే కనిపించింది. అక్రమ వ్యాపారం (Black Market), సరకుల వినిమయం (Stock Exchange) మూలం డబ్బు బ్రహ్మాండముగా చలామణి అవుతుంటే డబ్బు విలువలో రాబోయే గండం గురించి ఎవరూ గుర్తించలేదు. కాని క్రమేణ, యుద్ధం ముగిసిన తరువాత, ప్రభుత్వం విధించిన పన్నులు అంత్యమవగానే, ఉత్పత్తికి దోహదం చేసే విధంగా డబ్బు చలామణి బాగా పెరిగిపోయింది. కాని జనులు అందుకు విరుద్ధంగా ప్రవర్తించారు. సమ్మెలు చేసారు. పారిశ్రామిక వేత్తలు కార్ఖానాలు మూసేసారు."

("అంటే మనకి వస్తువులు కావాలనే సమయంలో డబ్బు చలామణి తగ్గిందన్న మాట!" అని జానకికి ఆశ్చర్యం కలిగింది.)

"మనకి స్వాతంత్ర్యం వచ్చింది. ప్రభుత్వంకి  బాధ్యతలు బాగా పెరిగాయి; శరణార్థం కోరుతూ మన దేశంకి వచ్చిన ప్రజల వలన అనేక ఖర్చులు మనం భరించవలసి వచ్చింది.  ఎగుమతులు పెరిగాయి, ఆ కాని వస్తువులకే మన దేశంలో ధరలు పెరిగిపోయాయి.  ఉత్పత్తి పెరగడంతో పారిశ్రామిక వేత్తలు తమ వస్తువులకి ధరలు పెంచారు, అందుకు ప్రభుత్వం సమ్మతించింది. సరకుల రవాణాలో చిక్కులు, ఆలస్యం ఏర్పడి, కొన్ని రాష్ట్రాలలో ధరలు మితిమీరిపోవడం చూసి ప్రభుత్వం తనంతట తనే జోక్యం చేసుకుంది. కాని ధరలు తగ్గలేదు. దానితో జనులకున్న ఆ కాస్తా నమ్మకమూ పోయింది.  'ఇక ధరలు పెరుగుతాయి' అని దిగిలు పడినా వాళ్ళు కొనడం మాత్రం ఆపలేదు. ఇక వర్తకులు, యజమానులు ప్రభుత్వం బోధనలు లెక్క చెయ్యక, ప్రజల క్షేమం నిర్లక్ష్యం చేసేసి, స్వార్థంతో సరకులు దాచడం మొదలుబెట్టారు. ప్రజలు ప్రభుత్వం బోధనలు మరిచిపోయి, ఆ నల్లబజారులోనే వస్తువులు కొనడం ఆరంభించారు;  నల్లబజారు బాగా వర్ధిల్లింది; దాచిన సరకులు బయటికి రాలేదు. దేశమంతా డబ్బు చలామణి పెరిగి, లాభం ఎక్కువై, ధరలు పెరిగినా సరకుల ఉత్పత్తి మాత్రం నిశ్చలంగానే ఉంది. అంటే ప్రజలు ధనం పొదుపుచెయ్యవలసిన సమయంలో ఈ దారుణ ఘటన - సరకులు దాచడం - జరిగిందన్నమాట. ప్రభుత్వంకి సహకారం చెయ్యడం బదులు  ప్రజలు హాని చెయ్యడానికి పూనుకున్నారు."

("నల్లబజారులో సరకులు దొరుకుతూంటే మరి జనులెందుకు ఆకలితో బాధపడాలి? మనకన్నీ దొరుకున్నాయి - కాని ఎక్కువ ధరలతో! ఉత్పత్తి పెరగాలని ప్రభుత్వం మూలుగుతే జనులెందుకు నమ్ముతారు?" అని జానకి ప్రశ్నవేసింది.)

"విను. 'అందరికీ తక్కువ ధరల్లో సరకులు దొరకాలి!' అనే ఆకాంక్షతో, ప్రభుత్వంలో నమ్మకంతో, నిష్కపటంగా,  దొరికినదానితో కొంతకాలం జనులు రోజులు గడపాలి. లేకపోతే ప్రజాస్వామ్యం వర్ధిల్లడం ఎలాగ? జనులకి స్వతంత్రత అనుభవించడానికి అర్హత ఉంది, అవునా? మనకి మన ప్రభుత్వంమీద నమ్మకం లేకపోతే ఎలాగ? ఇదే మనదగ్గర ఉన్న పెద్ద లోపం!" అన్నాడు రాఘవన్.

"జనులు మితంగా ఖర్చులు చెయ్యాలని, దేశంలో డబ్బు చలామణి తగ్గించాలని ప్రభుత్వం అమలు చేసిన దేశీయ పొదుపు పత్రాలు (National Savings Certificates) అమోఘంగా పని చెయ్యలేదు.

ధన పతనం ఆపాలని అక్టోబరి 1948లో ప్రభుత్వం ఒక ప్రణాళిక అమలు చేసింది. ఉత్పత్తికి మినహాయించి తక్కిన ప్రక్రియల్లో ఖర్చులు తగ్గించాలని పూనుకుంది. ఎది చేసినా లాభకరంగా ఉండి తీరాలనే లక్ష్యం పక్కకిబెట్టి ఉత్పత్తి పెరగడానికి సరకుల, ధరల అదుపు అమలు చేసింది. కాని 1949లో నాణెం విలువకి వచ్చిన దెబ్బతో అవన్నీ విఫలమయ్యాయి.

ధరలు పెరగలేదు, తగ్గలేదు. దేశంలో ఆర్ధికస్థితి మరీ చెడింది. జాతీయాదాయం తగ్గుతూ వచ్చింది.

ప్రభుత్వం ధైర్యంగా ఉత్పత్తిని అభివృద్ధిచేసే ప్రణాళికలు, కొన్ని షరతులు నియమాలు, అమలు చెయ్యాలి. "వెయ్యి రూపాయల  నోట్లు ఇక చెల్లవు!" అనే చట్టం ప్రకటించినట్టు ఇతర అధిక కరెన్సీ నోట్లని చలామణినుంచి తొలగించాలి. జనులదగ్గరనున్న నోట్లని వాపసు చేసుకొని కొత్త నోట్లని విలువ తగ్గించి ఇవ్వాలి. ఇవన్నీ అధికారులు సమర్ధతతో నిర్వహించాలి. దేశ అభివృద్ధికి తోడ్పాటు చెయ్యనివారిని కఠినంగా శిక్షించాలి. 'ప్రభుత్వం పరిశ్రమలని జాతీయం చెయ్యబోతోంది!' అనే భయంతో కొందరు పెట్టుబడిదారులు కొత్త పరిశ్రమలు ఆరంభించడానికి జంకుతున్నారు. ఆ దడుపు పోగొట్టాలి. ప్రస్తుతం ప్రభుత్వం ఆదరించే ప్రణాళికల వలన అనుచితంగా కూడబెట్టిన మూలధనం బయటకి రావడం లేదు. ఆ పరిస్థితి మారాలి.  అప్పుడే ఉత్పత్తి పెరగడం సాధ్యమవుతుంది."

(అతని మాటలు విని జానకి కొంటెగా నవ్వింది. "మీ వాదం వింటూంటే మన ఆర్థిక సమస్యలన్నీ సాధించడానికి మీరు సిద్ధంగా ఉన్నట్టు నాకు కనిపిస్తున్నారు. అందరూ ఘోషించినట్టే మీరూ వ్యాఖ్యానం చేస్తున్నారు, అవునా?" అని అడిగింది.

"ఎవరు ఏం చెయ్యాలని పూనుకున్నా సరే, ఈ మౌలిక సూత్రాలతోనే మన దేశంని తీర్చిదిద్దడం సాధ్యం. 'అదే మనం అనుకూలంగా, గర్వంగా చెయ్యవలసిన పని!' అని నేను అంటున్నాను."

రాఘవన్ రోషంతో ముగించాడు.

కాని జానకి మొహంలో తృప్తి కనిపించలేదు. "అదేంటో, ఆఖరికి ఏ మార్పూ రాదని నాకనిపిస్తోంది. అందరికీ మాటలతోనే సమాధానం చాలనిపిస్తోంది."

"ఇంకొక మార్గమూ ఉంది, ప్రభుత్వం ప్రయత్నం చెయ్యవచ్చు! అమెరికాలో బంగారం చవుకకగా అమ్ముతున్నారు. అది కొని మన ప్రభుత్వం ఇక్కడ దాన్ని గిరాకిగా అమ్మవచ్చు. అలా అమ్మినా ఇప్పుడున్న ధరకంటే అది తక్కువగానే ఉంటుంది. ఆ తరువాత? జనులు దండిగా బంగారం కొంటారు; ప్రభుత్వం చేతుల్లోకి కరెన్సీ నోట్లు దండిగా చేరుతాయి; ప్రజలు డబ్బు పొదుపు చేసిన చేతులనిండా బంగారం చూస్తాం, డబ్బు చలామణి తగ్గుతుంది . . . క్రమేణ డబ్బు విలువ స్థిరమవుతుంది!" అని రాఘవన్ అనగానే జానకి ఉత్సాహంతో తటాలున లేచి నిలబడింది.

"నిజంగానా? అలా చెయ్యవచ్చా?మరెందుకు అలా చెయ్యలేదు?" అని ఆతురతతో అడిగింది.

"ఎన్నికలు వస్తున్నాయిగా? ఆ తరువాత అలాగ జరగవచ్చు! అవును, నా మాట విను, నేను చెప్పేది నిజం! ఆరు మాసాలముందు నువ్వు కంఠహారం కొనాలని చెప్పావ్. అప్పుడు నేను చెప్పినది గర్తుందా?"

"'తులం ధర తగ్గుతుంది' అని మీరు అన్నారు. నాకు ఆ రోజు నమ్మకం లేదు. కాని. ఇవాళ నమ్ముతాను. అబ్బా, అఖరికి మీరొక శుభవార్త పలికారు!" అని జానకి ఆహ్లాదంతో భర్తకి చెప్పింది.

********

**(మూలం ప్రచురణ స్వదేసమిత్రన్, ఫిబ్రవరి 10, 1952)**

# నాటకం

# తాతగారికి దిగిలు!

## నాటకంలోని పాత్రలు

తాతగారు - వయసు 65

నాన్నమ్మ - వయసు 60

రామశేషన్ - వయసు 48, వృద్ధ దంపతుల కొడుకు

జానకి - రామశేషన్ భార్య, వయసు 38

రాధా, సుధా - మనమరాళ్ళు

శేఖర్, చందర్ - మనమలు

### 1

*(సగటు ఒక పెద్ద ఇంటి ముందు హాలులో)*

**తాతగారు**: (కుర్చీలో కూర్చొని) సరే, దీపావళికి ఒక వారం కూడా లేదు! అబ్బా, రోజులు ఎంత తొందరగా పరుగెడుతున్నాయ్!

**మనుమరాలు రాధై** (వయసు 16): నాన్నగారూ, ఇవాళైనా మనం తప్పకుండా షాంప్పిగ్ చెయ్యాలి. *(ఆమె చేతులు స్వెటర్ అల్లుతున్నాయి)*

**రామశేషన్:** ఏమే రాధై, నువ్వు నాన్నగారి కూతురుకదా? అల్లరి చెయ్యకుండా ఉంటావనుకున్నాను!

**మనవరాలు సుధా** (వయసు 13): నాన్నగారూ, ఈ టక్కరి మాటలకి నేనూ, అక్కయ్య మోసపోం, ఖబర్దార్!

**తాతగారు:** నాన్నగారిని హిందిలోనే బెదిరించాలా?

**సుధా:** అవును మరి . . . నాన్నగారు ఏమంటున్నారో విన్నారుకదా?

**జానకి:** (*వస్తూనే మాటాడుతోంది*) నాన్నగారు చెప్పేది సరే. అతను ఎగతాళిగా ఏదో మాటాడుతున్నారు. రాధైకి లేని రోసం నీకెందుకు?

**సుధా:** ఇక్కడ ఎగతాళి ఎందుకు?

**రామశేషన్:** దీపావళి సమయంలో ఎగతాళి చెయ్యకపోతే మరెప్పుడు ఎగతాళి చెయ్యాలో చెప్పు!

**రాధై:** నాన్నగారూ, మీ మాటలు నాకు ఎగతాళిగా కనిపించలేదు. నాకేమో భయంగా ఉంది.

**జానకి:** బాగుంది, నీకెందుకే భయం? దీపావళి నెల మొదటి వారం వచ్చేసింది. ఈ సారి షాప్పింగ్ కొంచెం ఎక్కువగానే చెయ్యాలనుకుంటున్నాం, అది నీకు తెలుసా? నాన్నమ్మకీ ఈ సంవత్సరం పట్టు చీర కొనాలనుకుంటున్నాం.

**రామశేషన్: అ**వును, అదే మా ప్లాను.

*(నడవలో నిద్రపోతున్న నాన్నమ్మ లేచి ఒక పక్క ఆనుకొని మళ్ళీ నిద్రపోవడం తాతగారు గమనించారు.)*

**రాధై:** అవును, నాన్నగారూ . . . నాన్నమ్మకి పట్టు చీరే కొనాలి.

**తాతగారు:** రామూ, ఇదేంట్రా?

**రామశేషన్:** *(నాన్నగారి జోక్యం గమనించకుండా)* అవును, జానకి. నువ్వూ, అమ్మా మంచి పట్టు చీరలు ఎంచుకోవాలి.

**సుధా:** అంటే, మాకు నూలిబట్టలే అన్నమాట!

రాధై: ఇదేంటి నాన్నగారు?

**తాతగారు:** ఏయ్ పిల్లలారా, మీ నాన్నగారు చెప్తే నేను సరే అనాలా ఏమిటి? పూర్తిగా **వినండి . . .**

**రామశేషన్:** అవును, నాన్నగారు, ఈ పిల్లలకీ ఎప్పుడూ తొందరే, ఏ మాత్రం . . .

**సుధా: . . .** తెలివి లేదంటున్నారా? మేం బట్టలు select చేసినప్పుడు చూడండి . . . అప్పుడు మీకు బోధపడుతుంది.

**మనవడు శేఖర్ (**వయసు 14**):** ఐతే, ఇప్పుడు నీ తెలివితేటలు ఏమయ్యాయి? అవి ఎక్కడ?

**సుధా:** అన్నయ్యా, నువ్వే తెలివితక్కువుగా మాటాడుతున్నావ్ . . . దీపావళికి నాన్నగారు మనకేం కొనరనిపిస్తోంది . . . మరి, నువ్వేమో . . .

**శేఖర్:** ఐ సా బాత్? (*ద్వారం పక్క తిరిగి చూస్తూ*) . . . ఒరే, చందర్! ఇలా రా!

**చందర్:** *(కంఠధ్వని మాత్రం వినిపిస్తోంది)* నేను రాను, పో!

**శేఖర్:** సరేలే, నీకూ దీపావళికి గుడ్ బై అన్నమాట! *(చెయితో సున్నం గీసి చూపిస్తున్నాడు)*

శేఖర్: (*పరుగెత్తుకొని వస్తున్నాడు*) ఏమైంది?

**జానకి:** ఏమీ అవలేదు . . . మీ గొడవే ఎక్కువగా ఉంది . . . ఏమే సుధా, నువ్వేకదూ ఈ జగడం ఆరంభించావ్? అసలు మేం షాప్పింగ్ గురించి ఏమీ అనలేదే? ఇదంతా నీ కొంటెతనం, అవునా?

**తాతగారు:** ఈ పిల్లలు అల్లరి చేస్తున్నారు . . . దీపావళి పండుగ వీళ్ళకి కాకపోతే మరెవరికి?

**రామశేషస్:** ఈ సంవత్సరం మనింటిలో దీపావళి షాప్పింగ్ గురించి మాటాడుతున్నాం . . .

**జానకి: నాన్నమ్మ** పట్టు చీర వద్దని ఇంత వరకూ చెప్తూనే ఉన్నారు. నేను ఈ సారి తప్పకుండా కొనాలని అంటున్నాను.

**రామశేషస్:** అమ్మని పట్టు చీరతో చూసి పది సంవత్సాలైపోయాయి.

**తాతగారు:** రామూ, నా మాట విను . . .

**రామశేషస్:** ఈ సంవత్సరం అమ్మ పట్టు చీర ధరించకపోతే జానకి కూడా తనకి వద్దంటోంది. *(అతను భార్యని చూస్తున్నారు.)*

**జానకి:** అవును మరి, నాకు మోమాటం ఉండదా?

**శేఖర్:** ఈ మీ ముచ్చటల తరువాత మనం ఇవాళ షాంప్పింగ్ చెయ్యాలంటున్నారా? నాన్నమ్మ 'పట్టు చీర వొద్దు!' అంటే మంచిదే. నాకు సైకిల్ దొరుకుతుంది.

**చందర్:** నాకూ సైకిల్ కావాలి.

**సుధా**: నేను మాత్రం లేడీస్ సైకిల్ అడక్కూడదా?

**రాధై:** నాన్నమ్మకి పట్టు చీర కొనలేదంటేనే ఇవన్నీ . . .

**తాతగారు:** రామూ, పిల్లలు చెప్పినట్టు ఎదైనా చేద్దాం . . .

**రామశేషస్:** వాళ్ళ మాటలు ఎందుకు వినాలి? . . . అలాగైతే ప్రతీ సంవత్సరం మనం ఎందుకు దీపావళి పండుగకి బట్టలు కొనాలి?

**జానకి:** పండుగ అంటే మరి కొత్త బట్టలు కొనడం మామూలే కదా?

**తాతగారు:** కొత్త బట్టులు వద్దని ఎవరన్నారు? అగత్యం లేకుండా పట్టు చీర వద్దంటున్నాను, అంతే . . .

**జానకి:** ఈ సంవత్సరం తప్పకుండా పట్టు చీర కొనాలి . . .

**తాతగారు**: ఏమే, విన్నావా?

**శేఖర్:** రేపే కదా షాప్పింగ్?

**రామశేషన్:** అవును. ఇవాళని నీకెవరు చెప్పారు?

**శేఖర్:** సరేలెండి. *(నిష్క్రమించాడు. సుధా, చందర్ వాడి వెనుక నడిచి వెళ్తున్నారు)*

**నాన్నమ్మ:** (*లేచి కూర్చున్నారు*) నేనూ అంతా వింటున్నాను . . . ఏమనాలో తెలియక అలాగే పడుకొనివున్నాను.

**తాతగారు**: కొంటే కొననీ అని ఉరుకున్నావా

**నాన్నమ్మ:** బాగా చెప్పారు! పట్టు చీర నేను ధరించగలనా? రామూ, నాకు నూలి చీర చాలు!

**తాతగారు**: నువ్వు నూలి చీర చాలంటే పట్టు చీర కొనేస్తారు; అసలు చీరే వొద్దని చెప్పు, అప్పుడే నూలిచీర కొంటారు! ఇదికూడా నీకు తెలీదా?

**రామశేషన్:** బాగుంది. అమ్మకి మీరు బాగా ఉపదేశం చేస్తున్నారు . . .

**రాధై**: తాతగారు ఎప్పుడూ ఇలాగే . . .

**తాతగారు**: నాన్నమ్మకి ఇప్పుడు చీర ఎందుకు అని అడుగుతున్నాను . . .

**నాన్నమ్మ:** ఇప్పుడు నాకు మంచి చీరలున్నాయి . . .

**తాతగారు**: చీర కొన్న తరువాత వాపసు చెయ్యవద్దు . . . అదే నేనంటున్నది . . .

**రామశేషన్: (***విని, వినిపించుకున్నట్టు)* సరేలే, నేను టిఫన్ చెయ్యడానికి వస్తున్నాను.

## 2

*(మరు దినం, రాత్రి సుమారు ఎనిమిది గంటలు.*

*తాతగారు, నాన్నమ్మ మాట్లాడుకుంటున్నారు)*

**తాతగారు:** వాళ్ళు ఇంకా రాలేదే?

**నాన్నమ్మ:** అవును, ఎవరూ కనిపించరేం?

**తాతగారు:** షాప్పింగ్ చెయ్యాలని ఆరంభిస్తే ఎన్ని వస్తువులున్నాయి!

**నాన్నమ్మ:** అవును. ఎది చూసినా కళ్ళకి విందుగా కనిపిస్తోంది.

**తాతగారు:** ప్రతీ సంవత్సరం ఒక పట్టు చీర కొనడానికి మూడు గంటలు కావాలి. ఈ సారి రెండు పట్టు చీరలకి ఆరు గంటలుపదే పదే షాప్పింగ్! *(చిరునవ్వు నవ్వుతున్నారు)*

**నాన్నమ్మ:** అంటే . . . రెండు పట్టు చీరలు కొనడం ఖాయమంటున్నారా?

**తాతగారు:** రాముూ, జానకి మాట్లాడడం విన్నతరువాత నాకలాగే అనిపిస్తోంది.

**నాన్నమ్మ:** ప్రతీ సంవత్సరం మనం పదే పదే వల్లించినా, పాపం ఈ పిల్లలు వినిపించుకోరు . . .

**తాతగారు:** దీపావళికి కాకపోయినా, ఈ ఎనిమిది సంవత్సరాలలో నీకు నాలుగైదు పట్టుచీరలు వచ్చిచేరాయి. అవునా?

**నాన్నమ్మ:** (*సంతోషంతో*) అవునండి. అత్త అనే బంధుత్వం వలన రాము ఇంటికి అల్లుడు రాగానే నాకు రెండు చీరలు కొన్నాడు; కోడలు వచ్చిందని రెండు చీరలు కొన్నాడు.

**తాతగారు:** షష్టి కళ్యాణంకి ఎన్ని చీరలు? రెండా, మూడా?

**నాన్నమ్మ:** దానికి రెండు.

**తాతగారు:** ఏ గొడవ లేకుండా మనం ఉమ్మడి కుటుంబంగా ఉంటున్నాం. అదే మన భాగ్యం! మన పిల్లల అభిరుచులు ఈ రోజుల ఫ్యాషన్ కి తగినట్టుగా ఉన్నాయి. అది చూసి మనకి సంతోషం. అవునా?

**నాన్నమ్మ**:ఈ సంవత్సరం నాకూ పట్టు చీర కొనేస్తారనిపిస్తోంది . . . మీకూ ఒక పట్టు పంచె కొంటారు.

**తాతగారు:** నాకూ అలాగే అనిపిస్తోంది . . . నేనూ రెండు వందలు ఇస్తానన్నాను. రాము 'వొద్దు!' అనేసాడు.

**నాన్నమ్మ**: అలాగే కానీయండి. వాళ్ళ ఇష్టంకే వదిలేద్దాం.

**తాతగారు:** సరేలే . . .

(దూరంలో సందడి వినిపిస్తోంది. మనవలు, మనవరాళ్ళు చెయిలో పొట్లాలతో వస్తున్నారు)

**అరుపు**: తాతగారూ, నాన్నమ్మ, ఇదిగో చూడండి! పరికిణులు, వోణీలు, పంచె కొన్నాం! బుష్ కోటు, పైజామాకి గుడ్డలు . . . *(పిల్లలు పొట్లాలు విప్పి చూపిస్తున్నారు.)*

**అరుపు**: తాతగారూ, నాన్నమ్మ, ఇదిగో చూడండి! *(జానకి, రామశేషన్ వస్తున్నారు.)*

**రామశేషన్**: నాన్నగారూ, చూసారా, ఈ పిల్ల షాప్పింగ్ . . .

**నాన్నమ్మ**: నాకేం బోధపడకుండా ఉంది . . .

**జానకి**: సుధా, శేఖర్ . . . మీ గొడవ కొంచెం ఆపండి . . .

**సుధా:** ఏం, ఎందుకు? మాకు మజాగా ఉంది . . .

**తాతగారు:** ఇవే మీ పరకిణీలి గుడ్డలా? చూడడానికి చులకనగా ఉన్నాయి . . .

**రాధై:** నాన్నమ్మా, ఇది నాకు! . . .

**సుధా:** నాన్నమ్మా, ఇది నాకు! . . .

**తాతగారు:** నేనూ బాగా చూడనీ . . .

**శేఖర్:** బాగా చూడండి . . .చీరల్లో చూడ్డానికి ఏముంది?

**చందర్:** సరే, మనం వెళ్లాం, రా! *(లేచి నిలబడ్డాడు.)*

**తాతగారు: అన్నీ చూడడానికి** భలేగా ఉన్నాయి.

**నాన్నమ్మ: (***సుధాతో)* నీకు ఈ వోణి చాలా బాగుంటుంది.

**రాధై:** మరి, నాగురించి మీరేం అనలేదే? మంచిది.

**తాతగారు:** *(భార్యతో)* విను, అన్నీ కొన్న తరువాత సణుగ్గోవద్దు!

**రామశేషన్**: అమ్మ ఏదీ ఆక్షేపించలేదే? పరికిణి, వోణీ చూడడానికి బాగుంటుంది, ఖర్చు కూడా తక్కువ. ఇప్పుడే బోలెడు డబ్బు . . .

***సుధా:*** *నాకు చీరే బాగుంటుంది. నేనూ అక్కయ్య ఎత్తు ఉన్నానుగా? (చీరతో నిష్క్రమించుతోంది.)*

**తాతగారు:** అమ్మకీ పట్టు చీర కొనేసావన్నమాట!

**రామశేషన్**: లేదే, అందువలనే . . .

*(పొట్లంని విప్పి మౌనంగా నిలబడిన జానకి రెండు పొట్లాలు భర్తకి అందించింది. రామశేషన్ వాటిని తన తల్లిదండ్రులకి చూపిస్తున్నారు.*

**రామశేషన్:** ఇదిగో, చూడమ్మా! ఆఖరికి జానకి నీకు పట్టు చీరే కొనాలని అంది . . . ఈ పిల్లలు చేసిన సందడిలో . . .

తాతగారూ,

**:** Selection బాగుందిలే!

**నాన్నమ్మ:** నాకు జానకి కంటే బోలెడు చీరలున్నాయి . . .

**రామశేషన్:** సరే, కొన్నవన్నీ బట్టలూ పిల్లలు జాగ్రత్తంగా తీసిపెట్టారన్నమాట!

**3**

*(రెండు రోజుల తరువాత, ఒక సాయంకాలం ఆరు గంటల సమయం, తాతగారు ఇంటి మెట్లు ఎక్కుతున్నారు.)*

**రాధై**: *(పరిగెత్తుకొని వస్తోంది)* తాతగారూ, తాతగారూ, నాన్నమ్మ జారిపోయి నుయ్యిదగ్గ పడిపోయింది!

**తాతగారు:** (తొందరగా) దెబ్బ తగిలిందా?

**రాధై:** నడుము బాగా పట్టేసింది. డాక్టరుని పిలవండి, తాతగారూ!

**తాతగారు:** డాక్టరెందుకు? బాగైపోతుందిలే . . . నేను వెళ్ళి చూస్తాను.

**రాధై:** (చేతులు ఊపి, దారికి అడ్డం చూపుతూ) ముందు డాక్టరుని పిలుచుకొని రండి! మీకు మరేం పని?

**తాతగారు**: నాకు తెలుసులే నీ ఆటలన్నీ. . . నాన్నమ్మకి బాగానే ఉంది. డాక్టరు ఎందుకు?

**రామశేషన్**: (*కంఠధ్వని మాత్రం వినిపిస్తోంది)* నాన్నగారు వచ్చేసారు! (అతను లేచి వస్తున్నారు) అర్ధ గంట ముందు అమ్మ జారి పడిపోయింది. నడుం బాగా పట్టేసింది . . . పాపం, నిద్రపోతోంది . . .

**రాధై**: తాతగారూ, విన్నారా? (ముగ్గురూ లోపలికి వెళ్తున్నారు)

**తాతగారు:** అంటే, నాన్నమ్మ నిజంగానే మంచమెక్కిందా?

**రాధై**: లేదు, తాతగారూ, నాన్నమ్మ ఊరకే పడుకొని ఉంది . . .

**రామశేషన్:** నాన్నగారూ, డాక్టరు వచ్చి చూసారు. రెండు వారాలు అమ్మ రెస్టు తీసుకోవాలి, ఇంటిపనులు తగ్గించుకోవాలని చెప్పివెళ్ళారు.

**రాధై**: మరి మీరేమో 'ఎందుకు డాక్టరు?' అని నన్ను అడిగారు . . . అందుకే మిమ్మల్ని నేను పరీక్ష చేసాను.

*(తాతగారు మౌనంగా వచ్చి కుర్చీలో కూర్చున్నారు.)*

**రామశేషన్:** వయసు చెల్లిన కాలంలో జాగ్రత్తగా ఉండాలి. ఏ బాధా లేనప్పుడు ఒళ్లు బాగానే ఉంటుంది. జబ్బు అని వస్తే చాలు, బాగా పట్టుకుంటుంది!

**జానకి:** పండుగకి తినుబండారాలు చేసే సమయంలో ఇలా పడిపోయాయని ఆవిడకి విచారం! అలా ఉంటే ఎలాగ?

**తాతగారు:** సరే, చూద్దాం, ఏం జరుగుతుందో . . . *(కుర్చీనుంచి లేచి నిలబడ్డారు)*

## 4

*(మరుసటి రోజు, రాత్రి ఏడు గంటలు. ముందు హాలులో, మంచంలో మంచి అలసటతో నాన్నమ్మ నిద్రపోతోంది. అక్కడ, రామశేషన్, జానకి, పిల్లలు గుమిగూడివున్నారు. మంచంకి కొంచెం దూరంలో శేఖర్, చందర్, సుధా, టపాకాయలు పంచుకుంటున్నారు. రాధై ఒక పుస్తకం చదువుతోంది)*

**జానకి**: నాన్నగారు ఎక్కడ? వెళ్ళి చాలా సమయమైందే?

**రామశేషన్:** ఏమో, నాకూ తెలీదు . . .

**రాధై**: నిన్ననుంచి తాతగారు ఎలాగో ఉన్నారు . . .

**రామశేషన్:** పాపం, నాన్నగారు అమ్మ కష్టం చూసి భరించలేకున్నారు . . .

**రాధై:** అవును నాన్నగారూ, నాకూ అలాగే అనిపిస్తోంది . . .

**జానకి**: నేనూ చూసాను . . .

**రామశేషన్:** ముసలితనంలోనే అభిమానం పెరుగుతుంది, రాధై, నీకు తెలుసా? నాన్నమ్మ గభీమని నేల వాలడం చూసివుంటే తాతగారు ఏడ్చివుంటారేమో?

శేఖర్: ఈ టపాకాయ నేను ఇప్పుడే కాలుస్తాను! (*బయటికి పరుగెడుతున్నాడు)*

**రాధై:** వెళ్ళు! వెళ్ళు! అన్నీ ఇప్పుడే కాల్చేయ్! కొంచెం కోలుకుంటే నాన్నమ్మ దీపావళికి ఈ ముచ్చటలన్నీ చూస్తుంది . . . అంతవరకూ మీరు భరించలేరా?

**సుధా:** నేను కాచుకొనివుంటాను

**చందర్**: నేనూ ఇప్పుడు కాల్చను . . .

*(శేఖర్ చెయిలో ఒక పొట్లంతో పరుగెత్తుకొని వస్తున్నాడు)*

**శేఖర్**: తాతగారు మరేమైనా కొని తెచ్చారా? మీకు తెలుసా? చూడండి, ఇది నేను చెక్కేసాను!

**జానకి**: అతను కొన్నవన్నీ మీకేగదట్రా? ఎందుకురా ఈ తొందర?

**సుధా, చందర్:** ఏదీ, పొట్లం విప్పు, చూద్దాం!

**శేఖర్: (విప్పిన పొట్లంని అలాగే మేజామీద పడేసి)** చూడు, చీర! ఇదెవరికి కావాలి!

**రాధై:** పట్టు చీర!

**జానకి:** ఎర్ర రంగులో చీర! తొమ్మిది గజాల చీర!

**సుధా:** దాన్ని చింపితే మాకు రెండు వోణీలు, అవునా?

**జానకి:** పిచ్చిమాటలాడకు!

**రామశేషన్**: నాన్నగారెక్కడ? . . . ఇదిగో, వచ్చేసారు! (*తాతగారు కనిపిస్తున్నారు)*

**జానకి**: ఇది అమ్మకి కాబోలు! **(ఆవిడ** *మొహంలో చిరునవ్వు కనిపిస్తోంది)*

**తాతగారు:** అవును, దానికే! *(అతని చూపు మంచంకి మళ్ళింది.*)

**రాధై**: తాతగారూ, నాన్నమ్మకి పట్టు చీర వద్దని మీరు అనలేదూ?

అవును, ఆ రోజు అలా అన్నాను. కాని ఇప్పుడేమో అది చచ్చిపోతుందేమో అని భయం వచ్చేసింది . . . అందుకే కొన్నాను. (*అనుకంపతో నవ్వుకుంటున్నారు)*

దానికి తగినట్ను మీకూ ఒక మంచి పంచె కావాలి, రేపే కొంటాను.

సరేలే . . . ఇదెందుకు కొన్నాం అని కూడా ఆలోచిస్తున్నాను . . . వాపసు చెయ్యలనిపిస్తోంది . . .


దాధై: అవును, మీకన్నీ అలాగే కనిపిస్తాయి . . . నాన్నగారూ, నాన్నమ్మ చీర ఇలా ఇవ్వండి! (జానకి కూతురు వెనుక వెళ్తోంది)

********

# VINDHIYA E-BOOKS

| | |
|---|---|
| సంపుటం 1 | ప్రేమ హృదయం (2018) |
| సంపుటం 2 | పార్వతి (2010) |
| సంపుటం 3 | మొలకెత్తిన ముత్యం (2019) |
| సంపుటం 4 | తీయని చుట్టరికం (2019) |
| సంపుటం 5 | ఇదొక శుభవేళ! (2020) |
| సంపుటం 6 | అతను ఎవరు? (2020) |
| సంపుటం 7 | ఒక పురాతన చిహ్నం (2021) |
| సంపుటం 8 | ప్రేమ ఆధిపత్యంలో (2021) |
| సంపుటం 9 | వ్యాసాలు/నాటకం(2021) |

********



భర్త V. సుబ్రహ్మణ్యంతో ఇందియా దేవి (1947)